క్లుప్తంగా

గ్రామాల్లో జాతర ఉత్సవాలు



కల్యాణంలో ఎంపీపీ, సర్పంచ్, భక్తులు

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపెల్లిలో శ్రీవేంకటేశ్వరస్వామి, గంభీర్‌పూర్, ఇప్పపెల్లి గ్రామాల్లో శ్రీలక్ష్మీనృసింహస్వామి జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం జరిపించారు. అనంతరం అన్నదానం చేశారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, టీఆర్ఎస్ నియోజకవర్గ నేతలు గోలి మోహన్, ఏనుగు మనోహర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, సర్పంచులు పోతు సింధూజ, కోలి వసంత, మొలిగె లక్ష్మి, ఎంపీటీసీలు జిల్లా లక్ష్మి, దేవేంద్ర పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న గోలి మోహన్

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాల ఎక్స్ రోడ్డు వద్ద ఆద్య గోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వేములవాడ నియోజకవర్గ టీఆర్ఎస్ నేత, సంస్థ చైర్మన్ గోలి మోహన్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర



శోభాయాత్రలో ప్రజాప్రతినిధులు, భక్తులు

మల్లాపూర్: మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లన్నస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కాగా మంగళవారం ప్రతిష్ఠాపన ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర, పుణ్యవచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన నిర్వహించారు. 8న నిత్యహోమం, జలదివాసం, 9న యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ఠాపన, కల్యాణం, బోనాలు, ఒగ్గు కథ, అగ్నిగుండం, నాగవెల్లి, పూర్ణాహుతి, మహా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కాటిపెల్లి సరోజన-ఆదిరెడ్డి, రైతుబంధు కమిటీ మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, ఎంపీటీసీ మరిపెల్లి సత్తెమ్మ-మల్లయ్య, మాజీ ఎంపీటీసీ మొరపు గంగరాజం, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ చిట్యాల లక్ష్మణ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంగ గంగరాజం, పట్టణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి అగ్నిగుండాలు



అగ్నిగుండం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

కథలాపూర్: మండలంలోని చింతకుంటలో మల్లికార్జునస్వామి అగ్నిగుండాల పూజ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. భక్తులు అగ్నిగుండం నుంచి నడిచివెళ్లారు.

కార్యకర్తల బలంతోనే విజయాలు



మాట్లాడుతున్న నవీన్‌కుమార్

గొల్లపల్లి: కార్యకర్తల బలంతోనే బీజేపీ విజయాలు సాధిస్తోందని పార్టీ ధర్మపురి నియోజకవర్గ పాలక్ సురభి నవీన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గొల్లపల్లి మండలం కేంద్రంలో పార్టీ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కస్తూరి సత్యం అధ్యక్షతన బూత్ కమిటీల స్వశక్తికరన్ అభియాన్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని. ఈ వర్క్‌షాప్‌లో రాష్ట్ర శాఖ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో బూత్ కమిటీల పటిష్టతకు కార్యకర్తలు పనిచేయాలని కోరారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల మల్లేశం, బూత్ కమిటీల స్వశక్తికరన్ అభియాన్ ధర్మపురి నియోజకవర్గ కోఆర్డినేటర్, స్వచ్ఛ భారత్ రాష్ట్ర కన్వీనర్ మంచె రాజేశ్, దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాడే సూర్యనారాయణ,

ఘనంగా హోలీ సంబరాలు



కోరుట్ల: ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో..



రాయికల్: హోలీ వేడుకల్లో మున్సిపల్‌చైర్మన్



కోరుట్లరూరల్: వేడుకల్లో యువత, చిన్నారులు

కోరుట్ల/జగిత్యాలరూరల్/పెగడపల్లి/రాయికల్/మెట్‌పల్లి/కోరుట్లరూరల్/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్/మేడిపెల్లి: జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలోని ప్రజలు మంగళవారం హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. యువకులు, పెద్దలు, చిన్నారులు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో యువకులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



రాయికల్: పట్టణంలోని హన్మాన్‌వాడలో హోలీ సంబరాలు



మల్లాపూర్‌లో చిన్నారులు..



మెట్‌పల్లి: సంబరాల్లో ఉపాధ్యాయులు



జగిత్యాలరూరల్: పొరండ్లలో..



జగిత్యాలఅగ్రికల్చర్: కోర్టులో..



సారంగాపూర్: పెంబట్ల-కోనాపూర్‌లో..



ఇబ్రహీంపట్నం: వేడుకల్లో యువకులు

కార్యాలయం ప్రారంభానికి మోక్షమెన్నడు?

- ఆరేళ్లుగా కొనసాగుతున్న పనులు
- మండల పరిషత్ ఆఫీస్ ప్రారంభానికి అడ్డంకులు
- రూ.కోటితో నిర్మాణ పనులు



నిర్మాణం పూర్తయిన మండల పరిషత్ కార్యాలయం

జగిత్యాలరూరల్: జిల్లా ఆవిర్భావం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల మండల పరిషత్ కొత్త కార్యాలయ నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు చేసింది. కాగా అప్పటి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత 2017 మార్చి 4న భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దీంతో టెండర్లు పూర్తయి భవన నిర్మాణం ఆరునెలల క్రితం పూర్తయింది. కానీ నిధులు సరిపోకపోవడంతో కార్యాలయంలో విద్యుత్ పనులు, కలర్లు కాకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో మరిన్ని నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా మంజూరు కాలేదు.

రెండు మండలాలతో తర్జనభర్జన..

జగిత్యాల మండల పరిషత్ పాత కార్యాలయాన్ని కూల్చివేసి కొత్త కార్యాలయ నిర్మాణ పనులు కొనసాగుతుండగా మండలాల పునర్విభజన ఏర్పడింది. దీంతో జగిత్యాల మండల పరిషత్, జగిత్యాల రూరల్ మండల పరిషత్‌గా విభజించారు. జగిత్యాల మండల పరిషత్‌లో ఐదు గ్రామపంచాయతీలు ఉండగా, రూరల్ మండల పరిషత్‌లో 29 గ్రామపంచాయతీలున్నాయి. జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం పాత కార్యాలయంలోని కొంత భాగంలో కొనసాగుతుండగా, జగిత్యాల రూరల్ మండల పరిషత్ భవనం ఐకేపీ భవనంలో కొనసాగుతోంది. దీంతో రెండు నెలల క్రితం జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా అర్బన్ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు జగిత్యాల మండల పరిషత్‌కే కార్యాలయం ఉంటుందని, రూరల్ మండల పరిషత్‌కు మరో కార్యాలయం నిర్మించుకోవాలని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో నూతనంగా నిర్మించిన భవనం ప్రారంభం కాకుండానే నిరుపయోగంగా మారింది.

మహిళా సమైక్య భవనంలో కొనసాగుతోంది

జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం మండలాల పునర్విభజనలో జగిత్యాల, జగిత్యాల రూరల్ మండల పరిషత్‌లు వేర్వేరుగా ఏర్పడ్డాయి. దీంతో జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయం తాత్కాలికంగా మహిళా సమైక్య భవనంలో కొనసాగుతోంది.

– రాజేశ్వరి, ఎంపీడీవో, జగిత్యాలరూరల్

క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయి



జెర్సీ ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

మల్లాపూర్: క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయని జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో మల్లాపూర్ ప్రీమియర్ లీగ్(ఎంపీఎల్) జెర్సీలను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల దశ నుంచే విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. అనంతరం మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీ కల్వకుంట్ల సంజయన్న స్టార్స్ టీమ్‌కు సంబంధించిన టీషర్టులను ఆవిష్కరించారు. రైతుబంధు కమిటీ మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు మ్యాకల సతీశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామి, క్రీడాకారులు బండి స్వామి, కిషోర్, రఫీ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

రాయికల్: మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం వేంకటేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథంపై ప్రతిష్ఠించి పురవీధులగుండా ఊరేగించారు. రథోత్సవంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ నాయకులు బోగ శ్రావణి, ఆలయ కమిటీ నిర్వాహకులు చెన్నమనేని విష్ణువర్ధన్‌రావు, చెన్నమనేని వంశీవర్ధన్‌రావు, సర్పంచ్ సామల్ల లావణ్య, ఎంపీటీసీ రాధ, సింగిల్‌విండో చైర్మన్ మహిపతిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦రోడ్డు నిర్మాణానికి అనుమతి మంజూరు

వెల్గటూర్: మండలంలోని అంబరిపేట-పైడిపల్లి క్రాస్‌రోడ్డు నుంచి పైడిపల్లి మీదుగా చెగ్యాం వరకు తారురోడ్డుకు అనుమతి మంజూరు చేసినట్లు పైడిపల్లి, చెగ్యాం సర్పంచులు గంగుల నగేష్, రామిల్ల లావణ్య తెలిపారు. పైడిపల్లి క్రాస్ రోడ్డు నుంచి చెగ్యాం, తాళ్లకొత్తపేట వరకు 8.1 కి.మీ పొడవు రోడ్డు నిర్మాణానికి రూ.12కోట్ల నిధులు మంజూరు చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు సర్పంచులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

✦ఆలయంలో ప్రత్యేక పూజలు

మేడిపెల్లి: భీమారం మండలం వెంకట్రావ్‌పేట్‌లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్, ఎంపీటీసీ సుదవేని లక్ష్మి, శ్యాంసుందర్, భూమేశ్‌గౌడ్, శంకర్, తిరుపతి, శీను పాల్గొన్నారు.

✦సాయి పాదుకల పల్లకీ సేవ

జగిత్యాలటౌన్: పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని సాయిబాబా ఆలయంలో సాయిపాదుకల పల్లకీ సేవ వైభవోపేతంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నాగుల కిషన్‌గౌడ్, మార కైలాసం, గొల్లపల్లి శ్రీధర్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

✦వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మేడిపెల్లి: భీమారం మండలం గోవిందారంలోని వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. బీజేపీ నాయకురాలు తుల ఉమ, సర్పంచ్ కరండ్ల మధుకర్ పాల్గొన్నారు.

✦మాజీ ఎమ్మెల్యే దాము జయంతి

మెట్‌పల్లి: మాజీ ఎమ్మెల్యే తుమ్మల వెంకటరమణారెడ్డి(దాము) జయంతి పట్టణంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్, మాజీ జెడ్పీటీసీ జీఎన్ సునీత, నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, కొండ్లెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

✦కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలిగా మమత

రాయికల్: కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా మమత, పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ గోపి మాధవిని నియమించినట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వీరిని ఘనంగా సన్మానించారు.

మిషన్ భగీరథ నీరు.. కలుషితం



నల్లా ద్వారా వచ్చిన భగీరథ నీరు

మెట్‌పల్లి: పట్టణంలోని పలు కాలనీల్లో మూడురోజులుగా కొళాయిల ద్వారా సరఫరా చేస్తున్న భగీరథ నీరు కలుషితంగా వస్తోంది. మిషన్ భగీరథ కింద స్వచ్ఛమైన నీటిని అందించాల్సి ఉండగా, అధికారుల నిర్లక్ష్యంతో కలుషిత నీరు వస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొన్నిరోజులుగా పలువ్యాధులు ప్రబలుతున్నాయి. వందలాది జ్వరాలు, విరోచనాలతో ప్రజలు బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో కలుషిత నీరు సరఫరా అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

ఆలయాల అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయం



కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్

రాయికల్: ఆలయాల అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయమని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని చింతలూరు గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ మోహన్‌రావు, ఆలయ చైర్మన్ భూమారావు, నాయకులు తలారి రాజేశ్, కోల శ్రీనివాస్, లక్ష్మణ్, ప్రభాకర్‌నాయక్ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి కల్యాణం

రాయికల్: మండలంలోని చింతలూరు గ్రామంలో వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. అర్చకులు చెరుకు మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని సన్మానించారు. ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీవారి రథోత్సవం



శ్రీవారి రథోత్సవం

కోరుట్లటౌన్: పట్టణంలోని అష్టలక్ష్మి ఆలయంలో దేవాలయ చతుర్దశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీవారి రథోత్సవం కార్యక్రమం అర్చకులు సముద్రాల శ్రీరామాచార్యులు, కృష్ణమాచార్యులు, శ్రీనివాసచార్యులు, రంగాచార్యుల వైదిక నిర్వహణలో వైభవంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టు అధ్యక్షుడు బూరుగు రామస్వామిగౌడ్-సుభద్ర, అంజయ్యగౌడ్, ఎలిశెట్టి భూమరెడ్డి, గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, మహేశ్, కిరణ్, రమేశ్, పురుషోత్తం, వెంకట్రాములు సతీశ్, భూమయ్య పాల్గొన్నారు.

సహకార సంఘాలది కీలకపాత్ర



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

కథలాపూర్: రైతులకు అన్ని రకాల సేవలందించడంలో సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని ఊట్‌పెల్లిలో 200 మెట్రిక్ టన్నులు నిల్వ ఉండేలా గోదాము నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూషణరావుపేట సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.12లక్షలు వెచ్చించి ఈ గోదాము నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. సహకార సంఘం పరిధిలో అన్ని గ్రామాల్లో గోదాములు నిర్మించి రైతులకు సాగుకు సరిపడేలా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నదే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగం భూమయ్య, సింగిల్‌విండో సీఈవో అరుణ్, సర్పంచ్ గజ్జెల స్వామి, ఎంపీటీసీ బాదినేని రమేశ్, ఆంజనేయులు, డైరెక్టర్లు గుండారపు గంగాధర్, మహేందర్, క్యాతం అనంతరెడ్డి, పరశురాం, ఏజీబీ గణేశ్, ఆకుల నర్సయ్య పాల్గొన్నారు.

శ్రీరాజరాజేశ్వర, వేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్‌లో మంగళవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాజరాజేశ్వర, వేంకటేశ్వర స్వామి కల్యాణం, జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో ధర్మపురి ఆలయ కమిటీ మాజీ చైర్మన్, పీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బీజేపీ రాష్ట్ర నాయకులు పూదరి నిషాంత్‌కార్తికేయ పాల్గొన్నారు. సర్పంచ్ కడకుంట్ల సాయికుమార్, ఎంపీటీసీ మైస లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, నాయకులు నూతుల లక్ష్మీనారాయణ, కట్కం నర్సారెడ్డి, కంది బుచ్చిరెడ్డి, ఎంచిరాల చిన్నారెడ్డి, దండుగుల అంజిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ విజయ్, నాయకులు బోడ శేఖర్, తోర్తి హరీశ్, కోటగిరి శేఖర్ పాల్గొన్నారు.

1ఆర్ కాలువకు సరిపడా నీరు విడుదల చేయాలి

సారంగాపూర్: సారంగాపూర్, బట్టపల్లి, పోతారం గ్రామాలకు సాగునీరు అందించే డి-53, 12ఎల్ 1ఆర్ కాలువకు ఎస్సారెస్పీ సాగునీరు సరిపడా విడుదల చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువ ద్వారా డి-53 కాలువకు అక్కడి నుంచి 12ఎల్, 1ఆర్ కాలువ ద్వారా రంగపేట, రేచపల్లి మీదుగా సారంగాపూర్, బట్టపల్లి, పోతారం గ్రామాలకు చేరుతుంది. ఆన్ అండ్ ఆఫ్ విధానంలో సాగు నీరు విడుదల చేస్తున్న క్రమంలో ఈ మూడు గ్రామాలకు గడిచిన రెండు తడులు సరిగ్గా అందలేదు. వారంలో కనీసం మూడురోజుల పాటు నీరు పంట పొలాలకు చేరలేదని, ఫలితంగా సాగునీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. కాగా ఈ విషయంపై మంగళవారం నీటిపారుదలశాఖ ఈఈ నారాయణరెడ్డి, డీఈ చక్రూనాయక్‌కు రైతులు ఫిర్యాదు చేయగా బుధవారం 12ఎల్1ఆర్‌కు అవసరమైన మేర నీరు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నదాతలకు హామీ ఇచ్చారు.

స్టడీ టూర్‌లో గొల్లపల్లి మార్కెట్ పాలకవర్గం



కడప మార్కెట్ కమిటీలో గొల్లపల్లి పాలకవర్గం

గొల్లపల్లి: స్టడీ టూర్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో కడప, రాజంపేట మార్కెట్ యార్డులను మంగళవారం సందర్శించినట్లు గొల్లపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం తెలిపింది. గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కంపెల్లి హన్మండ్లు, వైస్‌చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, సభ్యులు బండి విజయ్, సంబరి అర్జున్, జేరిపోతుల నరేశ్, పాలవేని పోచయ్య, వరద రమేశ్, మార్కెట్ సిబ్బంది సురేందర్, చందు పాల్గొన్నారు.

తబస్సుమ్ కుటుంబాన్ని ఆదుకోవాలి

కోరుట్ల: మండలంలోని అయిలాపూర్ గ్రామంలో మమత అలియాస్ ఫిర్దౌ తబస్సుమ్(25) 4వ తేదీన ఆత్మహత్య చేసుకొంది. కాగా ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ముస్లిం మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రాత్రి బస్టాండ్ వద్దగల అంబేడ్కర్ విగ్రహం వద్ద ఫిర్దౌ తబస్సుమ్ చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. వివిధ పార్టీలకు చెందిన మైనార్టీ నాయకులు ఎండీ వసీం, నయీమ్, అన్వర్ సిద్దిఖీ, కౌన్సిలర్లు సాబీర్, అలీ, ముజిఫర్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రఫియొద్దీన్ పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయిలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారం ప్రతిష్ఠాపనోత్సవాలు సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. గల్ఫ్‌లో ఉన్న గ్రామానికి 127మంది రూ.17లక్షల వరకు జమచేసి గ్రామంలోని రామాలయం సమీపంలో ఈ ఆలయ నిర్మాణానికి సహకరించారు.